## వైభవంగా నిమిషాంబదేవి బ్రహ్మోత్సవాలు



బోడుప్పల్: పెంటారెడ్డి కాలనీలోని శ్రీమాతా నిమిషాంబదేవి అష్టదశ 18వ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతా ప్రార్థన, గోపూజ, శాంతి మంత్ర పఠనం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, ధ్వజారోహణ, ప్రధాన దేవతా కలశ స్థాపన, మూల మంత్ర హోమం, సామూహిక చండీహోమం నిర్వహించారు. నీరాజనం, చతుర్వేద స్వస్తి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని బంగారు చీరెతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు అశోక్‌కుమార్, శ్రీనివాస్, కోశాధికారి రమేష్, నకాష్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి



బొమ్మరిల్లు కర్రీ పాయింట్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శాంతి

అల్వాల్: వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తేనే వారి మన్ననలను పొందుతారని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మచ్చబొల్లారంలో ఏర్పాటు చేసిన బొమ్మరిల్లు కర్రీ పాయింట్‌ను ఆదివారం ఆమె నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా, నాణ్యమైన ఆహార పదార్థాలు అందిస్తేనే వ్యాపారంలో రాణిస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, సురేష్, శోభన్, రాజు, గణేష్, సురేష్, అరుణ్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాభివృద్ధికి విరాళం అందజేత



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న కార్పొరేటర్ సునీతా యాదవ్

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధి భరత్‌నగర్‌లోని పురాతన మహంకాళి అమ్మవారి దేవాలయం పునర్ నిర్మాణానికి మౌలాలి కార్పొరేటర్ సునీతా శేఖర్ యాదవ్ ఆదివారం రూ.50 వేలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొదటి విడత గతంలోనే రూ. 77 వేలను అందజేసినట్లు తెలిపారు. ఆలయ పునర్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శి రాజీనామా



రాజీనామాలను సమర్పిస్తున్న మల్లేష్, ప్రకాష్

మల్లాపూర్: మల్లాపూర్ బాబూ జగ్జీవన్ రామ్‌భవన్‌లో ఆదివారం అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం అధ్యక్షులు వై.మల్లేష్, ప్రధాన కార్యదర్శి బి.ప్రకాశ్‌లు రాజీనామా చేశారు. అదే విధంగా పూర్తిస్థాయి కమిటీ కూడా రద్దు అయింది. అనంతరం అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ అరుంధతి సంక్షేమానికి ఎల్లవేళలా సేవలు అందించామని తామకు సహకరించిన ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో నూతన కమిటీని ఎన్నుకుంటారని అరుంధతి సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: సేవాభావంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. ఆదివారం హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో జీనియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్‌తో పాటుగా పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు చేయడంతో పాటుగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## నెమలి సురేష్‌కు నివాళి



మల్లాపూర్: నాచారం మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ చేసిన సేవలు, మంచి పనులు మరువలేనివని పలువురు కొనియాడారు. ఆదివారం నెమలి సురేష్ జయంతిని పురస్కరించుకొని ఎస్వీనగర్‌కమాన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నెమలి రవికుమార్, నెమలి అనిల్,శ్రవణ్, సందీప్, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఉప్పల్ అమీనా కాంప్లెక్స్ , వరంగల్ జాతీయ రహదారి హోటల్ ఎదుట పార్కింగ్ చేసిన దృశ్యం



# రోడ్లే వారి పార్కింగ్‌కు అడ్డాలు!

- రహదారులను పార్కింగ్ స్థలాలుగా మార్చిన బడావ్యాపారులు
- విచ్చలవిడి పార్కింగ్‌తో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు
- ఫొటోలకే పరిమితమవుతున్న ట్రాఫిక్ పోలీసులు
- అక్రమ పార్కింగ్‌లపై ఎమ్మెల్యే సీరియస్

ఉప్పల్: ఉప్పల్‌లోని వరంగల్ అంతర్జాతీయ రహదారి, ఇతర అనుసంధాన రహదారులన్నీ బడా వ్యాపారులకు పార్కింగ్ అడ్డాలుగా మారాయి. ఏకంగా వరంగల్ జాతీయ రహదారిపై అడ్డదిడ్డంగా రోడ్లపై నాలుగు వరుసల వరకు పార్కింగ్‌లు చేయడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విద్యాసంవత్సరం బుధవారం నుంచి ప్రారంభకావడంతో ఇక్కడ ట్రాఫిక్ పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్నిచోట్ల ఫుట్ పాత్‌లను అద్దెకు ఇస్తున్నారు. అంతేకాకుండా ఉప్పల్‌లో అమీనా కాంప్లెక్స్ కింద ఏర్పాటు చేసిన వ్యాపార సంస్థలు, హోటళ్లు ఫుట్‌పాత్‌లను సైతం ఆక్రమించి అద్దెకు ఇచ్చుకోవడంతో అక్కడికి వచ్చిన వారు నేరుగా రహదారిపైనే వాహనాలను నిలుపుతున్నారు. వీటికి తోడు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లను సైతం ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది తలెత్తుండంతోపాటు ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఉప్పల్ లిటిల్‌ఫ్లవర్ వెనకాల వరంగల్ రహదారికి సమాంతరంగా ఉన్న దారి దాదాపుగా జాతీయ రహదారి నిత్యం బిజీగా ఉంటుంది. అలాంటి రోడ్డులో సైతం పెద్దపెద్ద వ్యాపార సంస్థలు, హోటళ్లు వెలిసి నడవడానికి వీలు లేకుండా ఫుట్ పాత్ దారిని మూసేశారు. దీంతో పాదాచారులు రోడ్డుపై నడవడంతో ప్రమాదాల బారినపడుతున్నారు. లిటల్ ఫ్లవర్ స్కూల్ నుంచి సాయంత్రం వచ్చే సమయంలో చిన్నారులు, వారి తల్లిద్రండులు బిక్కుబిక్కుమంటూ రోడ్డు దాటుతున్నారు.

### ట్రాఫిక్ అధికారులు ఎక్కడ..

ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాల్సిన అధికారులు పెద్ద వ్యాపారులు, హోటళ్ల పట్ల ఉదాసీన వైఖరిని ప్రదర్శించడం వల్ల నిత్యం ప్రజలు ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఇరుక్కుని విలవిలలాడుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై చర్యలు తీసుకోకపోగా ఫొటోలకు మాత్రమే పరిమితం అవుతుండటంతో రోజురోజుకూ ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ఉదయం కెమెరాలతో బయలు దేరుతున్న ట్రాఫిక్ పోలీసులు అక్కడక్కడ మూలన దాక్కుని ఫొటోలు తీసుకుని టార్గెట్ పూర్తవ్వగానే వెళ్లిపోతున్నారే తప్ప ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

- ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా జంక్షన్, ఉప్పల్ జంక్షన్, మాస్టర్ చెఫ్ హోటల్, ఉప్పల్ ఎలక్ట్రికల్ జంక్షన్, లిటిల్ ఫ్లవర్ బ్యాక్ సైడ్ ఉప్పలమ్మ దేవాలయం వద్ద, సౌత్ స్వరూప్‌నగర్ కమాన్ వద్ద అను నిత్యం ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతున్నా ఈ ప్రాంతాల్లో అసలు దృష్టి పెట్టడంలేదు. దీంతో కొన్ని సందర్భాల్లో స్థానికులే ట్రాఫిక్ పోలీసుల అవతారమెత్తి ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసే పరిస్థితి ఏర్పడుతుంది.

### ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి వివరణ

రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కు చేసే ఫొటోలు తీసి చలానాలను వడ్డిస్తున్నాం. మరి కొన్ని చోట్ల వాహనాలను లిఫ్ట్ చేస్తున్నాం. అక్రమ పార్కింగ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. మరింత శ్రద్ధ తీసుకుంటాం.

### ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే

విద్యా సంవత్సరం ప్రారంభం అయిన దృష్ట్యా ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ ఆటంకం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించాలని, రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలను పార్క్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు స్కూల్ యాజమానులు సైతం వాలంటీర్లును ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు అధికారులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు.



ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల వెనకాల వ్యాపార సంస్థ ఎదుట రోడ్డుపైనే పార్కింగ్ చేసిన దృశ్యం

## సేవ చేయాలనే సంకల్పంతోనే...



అనాథ పిల్లలకు నోటు పుస్తకాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

కుషాయిగూడ: తమవంతుగా సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతోనే సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు క్యాప్‌బౌల్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు తెలిపారు. కొంతమంది యువకులు గ్రూపుగా ఏర్పడి వారి సంపాదనలో కొంత భాగం సమాజ సేవకు వినియోగించాలన్న భావనతో క్యాప్‌బౌల్ సంస్థను ఏర్పాటు చేసుకొని పేదలకు తమవంతుగా సాయం చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే ఆదివారం అనాథ ఆశ్రమంలోని పిల్లలకు నోటు పుస్తకాలు, బెడ్‌షీట్‌లు అందజేశారు. రానున్న రోజుల్లో సేవా కా ర్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతి నిధులు దీపక్‌వర్మ, నజీబ్, నర్సింగ్, శేఖర్, బాలకృష్ణ, శివకుమార్, నాగరాజు, దత్తు, అర్షద్, రియాజ్, విక్రం, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాస పూర్ణిమ విష్ణు సహస్ర పారాయణం

రామంతాపూర్: వ్యాస పూర్ణిమ సందర్భంగా ఈనెల 21న లోక కల్యాణం కోసం 500 మందితో అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విష్ణు సహస్ర నామ పారాయణం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కుల మత భేదాలు లేకుండా అందరూ పాల్గొనవచ్చునని నిర్వాహకులు శాస్త్రుల రఘురామ శర్మ తెలిపారు. ఆసక్తి గల వారు 9440240881 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు మేలు



ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మౌలాలి: ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఇటీవల మౌలాలి డివిజన్ మారుతీనగర్ కాలనీకి చెందిన శ్రీధర్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎల్‌ఓసీ దరఖాస్తు చేసుకున్నాడు. సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1 లక్ష 50 వేలు మంజూరైయ్యాయి. మంజూరైనా పత్రాన్ని ఆదివారం మర్రి రాజశేర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహేష్, రాజు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే రిజర్వేషన్లు

ఘట్‌కేసర్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన, సబ్బండ వర్గాల వారికి రిజర్వేషన్లు లభించాయని ఘనాపూర్ మాజీ ఉప సర్పంచ్ అర్జున్, మాజీ వార్డు సభ్యులు కృష్ణగౌడ్, మహేశ్వర్‌గౌడ్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ బాధ్యుడు మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాధికారం సాధించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని, అంబేద్కర్ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో దాసు, రాందాసు, సత్యం, అంజయ్య, మహిపాల్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సివిల్ సర్వీస్ పరీక్షలు



రామంతాపూర్‌లోని కళాశాల వద్ద పోలీసులు బందోబస్తు



రామంతాపూర్ మెగా కాలేజీలో సివిల్స్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు

ఉప్పల్: ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన సివిల్ సర్వీస్ (ప్రిలిమినరీ) పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం ఏడు కేంద్రాల్లో 3264 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 2385 మంది మాత్రమే పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండే విధంగా మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి, ఎస్ఐ శంకర్‌ల ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

రామంతాపూర్ : గణేష్‌నగర్‌లోని అరోరా పీజీ కళాశాల, శారదానగర్ ప్రిన్స్‌టన్ డిగ్రీకళాశాల, ప్రిన్సెస్ పీజీ కళాశాల , హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మెగా మహిళా డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసంది. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు మొదటి పేపర్, 12.30 గంటల నుంచి 2.30 గంటల వరకు రెండో పేపర్ పరీక్షలు నిర్వహించారు.

## ఘనంగా ఉప్పలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

రామంతాపూర్ : నెహ్రూనగర్‌లో కొంపల్లి ఉపేందర్ స్వగృహంలో ఆదివారం ఉప్పలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఒగ్గు శ్రీకాంత్ గురువు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌లు ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మనోజ్‌కుమార్, కొంపల్లి పద్మ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రత, భరోసాకు మారుపేరే నాన్న

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రామంతాపూర్: భద్రత, భరోసాకు మారుపేరే నాన్న అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సాయి కృష్ణ కాలనీలో వంశరాజ్ సంక్షేమ సంఘం అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఫాదర్స్ డేకు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి, ఈటల రాజేందర్ సతీమణి ఈటల జామున హాజరై ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చూపిన వంశరాజ్ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కుటుంబభారం మోస్తూ కష్టాలను కడుపులో దాచుకుని తన పిల్లలకు భరోసా భద్రత కల్పిస్తూ వారి భవిష్యత్తు బంగారంలా మారాలని తన సర్వస్వాన్ని త్యాగం చేసేది ఒక్క నాన్నేనని అన్నారు. అనంతరం కార్పొరేటర్ శ్రీవాణి, ఈటల జమునలు మాట్లాడుతూ మొదటి గురువు, మార్గదర్శి అన్ని నాన్నే అని పిల్లలు కేవలం పాదర్స్ డే, మదర్స్ డే రోజు మాత్రమే తల్లిదండ్రులను గౌరవించడం కాకుండా ఇతర అన్ని రోజుల్లో కూడా వారిని గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు జీవన్ కుమార్, బీజేపీ సీనియర్ నేత గద్దం సాయి కిరణ్‌తో పాటు వంశ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిటికల కృష్ణయ్య వంశరాజ్, ప్రధాన కార్యదర్శి పాయసం గోపాల్, ఉపాధ్యక్షులు రాసాని బాల స్వామి వంశరాజ్, సంయుక్త కార్యదర్శి చిన్న కృష్ణ వంశరాజ్, వెంకటయ్య వంశరాజ్, అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ తిరుపతయ్య వంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల కోసం మరిన్ని సేవలు

విలేకరుల సమావేశంలో డిపో మేనేజర్ చంద్రకాంత్



కాప్రా: ప్రయాణికుల సౌకర్యార్థం కుషాయిగూడ డిపో ఆధ్వర్యంలో మరిన్ని సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చామని డిపో మేనేజర్ చంద్రకాంత్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంగళవారం నుంచి 117 ఎం నూతన బస్సు సర్వీసు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నాచారం పారిశ్రామికవాడలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది, ఇతర కార్మికుల కోసం రవాణా సేవలు అందించేందుకు ఈ 117 ఎం సర్వీసును అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈసీఐఎల్ బస్ టెర్మినల్ నుంచి మల్లాపూర్, మానిక్‌చంద్ పోస్టాఫీస్ మీదుగా ఉప్పల్ చేరుకుంటుదన్నారు. ఈసీఐఎల్ బస్ టెర్మినల్ నుంచి ప్రతి రోజూ ఉదయం 6.10 గంటలకు ప్రారంభమై ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని చెప్పారు.

### మేడ్చల్ కలెక్టరేట్‌కు బస్సు సౌకర్యం...

ఈసీఐఎల్ బస్ టెర్మినల్ నుంచి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌కు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చంద్రకాంత్ తెలిపారు. ఈ రూట్‌లో ఇప్పటికే 242 డీఎం బస్సు నడుస్తుందని దీనికి అదనపు మరోరెండు ట్రిప్పులు వేస్తున్నట్లు తెలిపారు. ఈ 242 డీఎం బస్సు ఈసీఐఎల్ బస్ టెర్మినల్ నుంచి బండ్లగూడ, కీసర, యాధార్‌పల్లి ఎక్స్‌రోడ్, తిమ్మాయిపల్లి మీదుగా మేడ్చల్ కలెక్టరేట్ చేరుకుని దొంగల మైసమ్మ వరకు వెళ్లనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నడుస్తున్న ట్రిప్పుల కంటే అదనంగా మధ్యాహ్నం ఒంటిగంటకు, 3 గంటలకు ఈసీఐఎల్ బస్ టెర్మినల్ నుంచి అందుబాటులో ఉంటుందన్నారు. తిరుగు ప్రయాణం సాయంత్రం 6 గంటలకు, రాత్రి 8 గంటలకు కలెక్టరేట్ నుంచి తిరుగు ప్రయాణికుల కోసం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఆయన వివరించారు. కుషాయిగూడ బస్ డిపో ద్వారా ఆర్టీసీ అందిస్తున్న సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ చంద్రకాంత్ కోరారు.

## ప్రజలకు చేరువ కావాలి



రాజీవ్‌పార్కులో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

కుషాయిగూడ: గత మూడు నాలుగు నెలలుగా ఎన్నికల ప్రచారాల్లో బిజీగా ఉన్న నాయకులు, కార్యకర్తలంతా ఇకముందు ప్రజలకు చేరువ కావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జలగం వెంకటేష్ సూచించారు. ఆదివారం హెచ్‌బీకాలనీ, రాజీవ్‌పార్కులో కాంగ్రెస్ పార్టీ మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే వార్డు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటం లేకపోవడంపై సమావేశంలో చర్చించారు. రాజీవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతున్న అవకతవకలపై కూడా దృష్టి సారించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్‌గౌడ్, సురేష్, మల్లికార్జున్, అనిల్, సమ్మయ్య, కాంతారావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై మాట్లాడుతా



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన బీఆర్‌టీయూ కార్మిక నేతలు

మల్లాపూర్: జీహెచ్‌ఎంసీ కార్మికుల సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రబాకర్, కాప్రా సర్కిల్ అధ్యక్షులు జి.కుర్మన్న కార్మికుల సమస్యలను ఎమ్మెల్యేకు దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కార్మికుల జీతాలు, పనిముట్లు, హెల్త్ సంబంధించిన విషయలపై జీహెచ్‌ఎంసీ కౌన్సిల్‌లో మాట్లాడుతానని వారికి హామీ ఇచ్చిన్నట్లు తెలిపారు.

## నోట్ పుస్తకాల అందజేత



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న మున్నూరుకాపు సంఘం నేతలు

అల్వాల్: సుర్నీల యశోదమ్మ జ్ఞాపకార్థం మున్నూరు కాపు పేద విద్యార్థులకు ఆదివారం అల్వాల్‌లోని సంఘం కార్యాలయంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పేద మున్నూరుకాపునకు చెందిన చెరకు రికితకు బీటెక్ చదువు కోసం విటల్ జ్ఞాపకార్థం ఆమె కుమార్తె పుష్ప రూ. 2.64 లక్షలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సుర్నీల నర్సింగ్‌రావు, బండారు సత్యనారాయణ, మేడ వెంకట సురేష్, శ్రీశైలం, జ్ఞానేశ్వర్, రామమూర్తి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.